# నీలాకాశం

## గంటి రమాదేవి

ఉలిక్కిపడి లేచాడు స్వరూప్. హోటల్ రిసెప్షన్ సర్వీసు టెలిఫోను అది. ట్రింగ్ ట్రింగ్. రిసీవర్ ఎత్తి "హలో" అన్నాడు. "సర్! ఇప్పుడు నాలుగున్నర అయింది. ఆపరేటర్ గొంతు సన్నగా వినిపించింది. "యా!" అని పెట్టేశాడు స్వరూప్. థాంక్స్ చెప్పే అలవాటు లేదు అతనికి.

సిటీలో పెద్ద హోటల్ అది. గది కిటికీకి ఉన్న తెర తొలగించి చూశాడు. హుసేన్‌సాగర్‌లో లైట్లు ప్రతిఫలిస్తున్నాయి. అలల మధ్య పాముల్లా పాకుతున్నాయి కాంతిరేఖలు. కిటికీ సందుల్లోంచి చలిగాలి వీస్తోంది.

రూములో నీలం బెడ్‌లైట్ వెలుగుతూంది. పరిశీలనగా చూశాడు స్వరూప్. నిన్న రాత్రి తాగి వదిలేసిన బ్రాందీ సీసా. గ్లాసులో కొంచెం మిగిలి ఉంది. డబుల్ బెడ్ పక్కకు ఒక పక్క రెబెల్లో అందం, సువాసన, మృదుత్వం రంగు ఇవన్నీ పువ్వులకుంటే వీటితో పాటు వాడిపోని గుణం కూడా రెబెల్లోలో ఉంది. నీలిరంగు కాంతిలో రెబెల్లో శరీరం గోధుమ రంగులో మెరుస్తోంది. ఎర్రటి పెదవులు విచ్చుకున్నాయి. నవ్వుతూంది కాబోలు తెల్లటి పలువరుస.

ఎన్నోరకాల మధుపానీయాలు. ఎన్నోరకాల మగువలు. దేని రుచి దానిదే. తాను ముందు బీరుతో ప్రారంభించి, లేడీస్ బీన్‌కి ప్రమోషన్ పొంది, బ్లాక్‌నైట్‌తో అనుభవం సంపాదించి, మధ్యలో ఎక్స్‌ఎక్స్‌ఎక్స్ వెరైటీ తాగుతూ, షివాజ రీగల్‌తో ఆనందం పొంది, ఇంకా వోడ్కాను ఐదు వందల ఏళ్ళ పాతది ఫ్రెంచి వైనును రుచి చూడడానికి ఆయత్తమవుతున్నాడు.

తలనొప్పిగా ఉంది. హాంగోవర్ మాత్ర సగం ముక్క వేసుకుని నీరు తాగాడు. ఒక చిన్న పెగ్ తాగితే సర్దుకుంటుంది కాని, ఆల్కహాలు టెస్టు, బ్రీతింగ్ టెస్టు చేస్తాడు ఏర్‌పోర్ట్ మెడికల్ ఆఫీసరు. కుదరదు అది.

"డార్లింగ్" ఒళ్ళు బద్ధకంగా విరుచుకుంటూ,

హోటలు పోర్టికోలో క్రూకారు నిలబడి ఉంది. పళ్ళు బ్రష్ చేసుకుని అదరా బాదరా తన రూములోకి వెళ్ళిపోయింది రెబెల్లో.

స్వరూప్ కాలకృత్యాలు పూర్తయ్యేసరికి పక్క గదిలోంచి గనేశన్ వచ్చాడు లోపలికి. ముప్పై ఏళ్ళుంటాయి. నల్లటి నొక్కుల జుట్టు వెనక్కి దువ్వాడు. అంత లావూ, సన్నం కాని పర్సనాలిటీ. కొంచెం నలుపు. తెల్లటి యూనిఫాంలో నలుపు ఇంకొంచెం కనిపిస్తోంది. పీక్ కాప్ ప్రక్కన పెట్టి అన్నాడు గనేశన్.

"నిన్న ఎయిర్‌లో ఫ్లాష్ క్రాష్ సంగతి విన్నావా? క్రాష్ ఈజ టోటల్"

ఇద్దరు పైలట్లు కలుసుకుంటే మాట్లాడుకునేవి, ఎక్కువ వృత్తి గురించే—విమానాలు ఎయిర్ హోస్టెసులు...

గనేశన్ స్నానం చేసి పూజ చేసినట్టున్నాడు. చిన్న విభూతి రేఖ మొహం మీద కనీ కనపడకుండా ఉంది. గనేశన్ ఎయిర్‌హోస్టెసుల గురించి మాట్లాడడు.

స్వరూప్ మాట్లాడలేదు. గనేశన్ తనకన్నా జూనియర్—వీడితో మాట్లాడడం ఏమిటి? అనుకున్నాడు.

"ఈ సృష్టి ఎంత? ఈ విశ్వంలో మనం నివసించే భూమి ఎంత? సముద్రంలో ఒక నీటిబిందువులో ఒక కణం ఈ భూమి. మనం నడిపే ఈ విమానాల వేగ ఎంత? విశ్వంలో కోట్లాది సూర్య కుటుంబాలు మరెన్నో పాలపుంతలూ (గేలాక్సీలూ) ఉన్నాయి. మనకు దగ్గరలో ఉన్న పాలపుంతకు వెళ్ళాలంటే ఇప్పుడున్న అత్యంత వేగవంతమైన ప్రయాణ సాధనాలతో 20,00,00,00,000 సంవత్సరాలు పడుతుంది. మనకు దగ్గరగా ఉన్న నక్షత్రం ఆల్ఫా సెంటారికి వెళ్ళడానికి 40,000 సంవత్సరాలు పడుతుంది. ఈ అద్భుత అనంత విశ్వంలో మానవుడెంత? అతని ప్రగతి ఎంత?" అన్నాడు ఒక క్షణంలో తన కష్ట దైవం దగ్గరకు వెళ్ళి (మానసికంగా) మళ్ళీ తిరిగొచ్చాడు.

"అయింది" అన్నాడు

"నీ కాలాన్ని నువ్వు వృథా చేస్తున్నావు. జాన్సన్ ఏమన్నాడో తెలుసా? క్లారెట్ పానీయం పిల్లలకు పోర్టు అనే పానీయం పెద్దవాళ్ళకు. హీరో కావాలనుకున్న వాళ్ళకు బ్రాందీ అన్నాడు. నువ్వు బీరు కూడా ముట్టుకోవు. మన చుట్టూ ఇన్ని సీతాకోకచిలుకలు తిరుగుతూ ఉన్నా మోడులా మాట్లాడవు" స్వరూప్ రెచ్చగొడుతూ అన్నాడు.

"యు ఆర్ రైట్, స్వరూప్! మన వృత్తిలో ఉన్నంత డబ్బు ఏ వృత్తిలోనూ లేదు. మనకున్నన్ని సదుపాయాలు ఎవరికీ లేవు. మన ఎలవెన్సులు చూడు. కూర్చుంటే ఎలవెన్సు, పడుకుంటే ఎలవెన్సు. స్పెషల్ ట్రావెలింగు ఎలవెన్సు. ఏ పట్నంలో నైనా ఉండవలసి వస్తే స్టే ఓవరు ఎలవెన్సు మీల్ ఎలవెన్స్. కిట్ ఎలవెన్స్. టెలిఫోను ఎలవెన్స్ ఎక్సెస్ ఫ్లయింగ్ ఎలవెన్సు. బోర్డింగ్ ఎలవెన్సు ఇవి కాక ఎంటర్‌టెయిన్‌మెంటు ఎలవెన్సు ఇంత డబ్బు వచ్చినా మనలో నిజమైన సుఖం. మనశ్శాంతి ఎవరికున్నాయి? ఇంత వచ్చినా, ఎప్పుడూ డబ్బుకు కొరతే మనలో కొంతమందికి. డబ్బు ఎక్కువైతే సరదాలు ఎక్కువవుతాయి. వీటికి డబ్బు కావాలి. డబ్బు ఉంది కాబట్టే ఈ లగ్జరీస్. మన దేశంలో కోటాను కోట్లు తిండికి లేకుండా."

మనస్సులో అనుకున్నాడు స్వరూప్.

"స్టాప్...స్టాప్... పెద్ద నాయకుడిలా మాట్లాడకు. నువ్వూ సంపాదిస్తున్నావుగా.. సొంతంగా కూడబెడుతున్నావు. ఎవరికో అది. నువ్వు మాత్రం.. చూడు గనేశ్ మనకి సంవత్సరానికి లక్షపైన ఆదాయం వస్తోంది. మన స్టేటస్ నిలబెట్టుకోవాలి ఈ శివరాన్ గాళ్ళతో పోల్చుకోకు. ఉయ్ ఆర్ క్లాస్ బై అవర్ సెల్వ్స్..."

"లెట్ ది బగ్గర్స్ [illegible]" యూనిఫాం వేసుకుని సిద్ధమవుతూ అన్నాడు స్వరూప్.

బొంబే పేరు వినగానే చేదు మింగినట్టు మొహం మారిపోయింది స్వరూప్‌కు. ప్రభావతి గుర్తుకొచ్చింది.

ప్రభావతి స్వరూప్ భార్య. స్వరూప్‌కి మూడు రోజుల కిందట జరిగిన విషయం గుర్తుకొచ్చింది. తన కారు నెహా తీసుకెళ్ళింది. డార్లింగ్ నీ కారు కావాలి అలాగే ఒక ఫ్లైట్ కావాలి. కలకత్తాలో వెళ్ళేముందు ఇక్కడ షాపింగ్ చేయాలి అమ్మా, నాన్న, చెల్లాయి అంతా చూస్తుంటారు నేనేమి తెస్తానా అని. ఈ నెల జీతం మా ఫ్లాటు వాయిదాకే సరిపోతుంది. టి. ఏ. రాగానే ఇచ్చేస్తా."

"ఆల్‌రైట్. ఇదిగో ఫైవ్ హండ్రడ్. టీస్ ఆఫ్ కార్ కీస్. తీసుకుంటున్నావ్. మరి నా..." అని నెహా మెత్తని భుజం పట్టుకుని నవ్వుతుంగా బుగ్గమీద ఒక ముద్దు పెట్టి, "కిస్" అని పూర్తి చేశాడు.

ప్రభావతి అప్పుడు ఏర్‌పోర్ట్‌లో ఉన్నట్టు తను చూడలేదు.

నెహాకు "బై" చెప్పి ఇటు తిరిగే సరికి నిప్పులు కక్కే కళ్ళతో చూస్తోంది ప్రభావతి. ఇద్దరు స్త్రీలు ప్రభావతికి దూరంగా నిలబడి ఆసక్తిగా చూస్తున్నారు. ఒక క్షణం పాటు తడబడ్డా తమాయించుకున్నాడు. తాను మగాడు. నెలకు పది, పన్నెండు వేలు సంపాదించే మగాడు. వందలాది మందిని ఆకాశంలో క్షేమంగా చేరుస్తుంటాడు, వాళ్ళ గమ్యస్థానాలకు. అందుకే తనకంత—

"నాకు కారు కావాలి మా ఫ్రెండ్సు వచ్చారు వూరు నుంచి సిటీ చూడాలంటున్నారు." ప్రభావతి అడిగింది. ఆ గొంతులో అధికారాన్ని స్వరూప్ సహించలేకపోయాడు. ఎంత భార్య అయితే గాని షి ఈజ్ ఎ ఉమన్ ఆఫ్టరాల్.

లేచబోయి "మై గాడ్" అంటూ చేతులతో గుండె కప్పుకుని బాత్‌రూములోకి వెళుతున్న రెబెల్లోని నవ్వుతూ చూశాడు. రీటా, పద్మ, లక్ష్మి అంజలి, మిస్ బర్మన్—ఇలా ఎందరో తనతో. మధురానుభూతులు నెమరు వేసుకుంటూ గర్వంగా ఫీలయ్యాడు పైలట్ స్వరూప్.

గణేశ్.

స్వరూప్‌కి ఈ లెక్చరు తలనొప్పిగా ఉంది. 'వీకో ఫూల్ ఏ పూజారిగానో పోక, పైలటుగా ఎలా వచ్చాడో, అర్థం కాదు' అనుకుని, "పూజ పూర్తి అయిందా!" అని అడిగాడు.

ఆ మాటలో వ్యంగ్యం అర్థం కాని గణేశన్, కింద క్రూ కార్‌లోంచి హారన్ విని పించింది.

"బొంబె ఫ్లైటు 6:35 కి. కనీసం ఒక గంట ముందుండాలి మనం. పదిహేను నిమిషాలు ప్రయాణ సమయం." స్వరూప్‌కి గుర్తు చేశాడు గణేశన్.

"లేదు."

"ఏమైంది?" గద్దించి అడిగింది ప్రభావతి

"నీకు చెప్పవలసిన అవసరం నాకు లేదు."

"ఎందుకు లేదు?"

"ఏం చేస్తున్నావో నాకు తెలుసు. అగ్నిసాక్షిగా పెళ్ళాడిన నాకు లేని అధికారం ఇంకెవరికి ఉంది. కాని నా వ్యూ వేరు. నేను సీరియస్‌గా ఆలోచించలేను. ఐ యామ్ డిఫరెంట్ ఫ్రమ్ యూ!" స్వరూప్ అన్నాడు.

ఏర్‌పోర్టులో ఆసక్తిగా చూస్తున్నారు. భార్యాభర్తల సంభాషణ. స్వరూప్‌కి తన హోదా గుర్తుకొచ్చింది.



"వెళ్ళిపో... ఇక్కడ నుండి.'' కసిగా అన్నాడు స్వరూప్.

"నేను వెళ్ళను. నాకు కారు కావాలి. ఆ బ్రిష్మా ముందునుంచి కారు తీసుకుని ఇవ్వండి.'' స్నేహితులు చూస్తున్నారని విషయం మరచిపోయి గట్టిగా అరిచింది ప్రభావతి.


"యూ రాటెన్ ఉమెన్'' అని బలంగా చెయ్యి విసిరాడు.

తగిలిన దెబ్బకు బిత్తరపోయింది ప్రభావతి. ఏర్‌పోర్టులో అందరూ చూశారు. ముఖ్యంగా తెలిసిన వాళ్ళు, వూరు నుంచి వచ్చిన ఇద్దరు స్నేహితులు. ప్రభావతి కళ్ళు ఎర్రబడ్డాయి. కొంచెంగా నీళ్ళు తిరిగాయి. తమాయించుకుంది.

"వా గో టు హెల్'' అని ఫ్లైట్ ఆపరేషన్ రూములోకి వెళ్ళిపోయాడు స్వరూప్.

* * * *

రెబల్లో కిట్ తీసుకుని కారులో కూర్చుని ఉంది.




పక్కన మిస్ పారేఖ్ కూర్చుని ఉంది. స్వరూప్ చేతిలోంచి బాగ్ తీసుకుని డిక్కీలో పెట్టాడు డ్రైవర్.

చీకట్లు ఇంకా పూర్తిగా పోలేదు. హుసేన్‌సాగర్ చెరువు మీద నుంచి చలిగాలి వీస్తోంది. కొండ మీద బిర్లా గుడి పాలరాతి మెరుపు లైట్ల వెలుగులో మెరుస్తోంది.

"ఇది బిర్లా గుడా? వెంకటేశ్వరస్వామి గుడా?'' రెబల్లో అడిగింది.

"వెంకటేశ్వరస్వామిదే'' గనేశన్ అన్నాడు.

"మరి బిర్లా టెంపుల్ అటారే?''

ట్రాఫిక్ ఎక్కువగా లేదు. టాంకుబండ్ దాటి ఎం. జి. రోడ్ దాటి సైన్సు కాలేజీ ముందునుంచి కారు వేగంగా దూసుకు పోతూంది.

స్వరూప్‌కి ఆలోచనలు తెగడం లేదు.

ఆ రోజు డ్యూటీ అయిన తరవాత ఇంటికి వెళ్ళాడు. అందేరీలో సొంత ఫ్లాటు. తాను దాదాపు ఆరడుగుల పొడవు. ప్రభావతి అయిదడుగుల ఒక అంగుళం. తాను వేలకొలదీ జీతం సంపాదిస్తాడు. ప్రభావతికి తన మీద ఆధారపడితే తప్ప రోజు గడవదు. అయినా కొంచెం బింకుగా ఉందేం.''

ఇంట్లోకి వచ్చాడు స్వరూప్.

ఏమీ జరుగనట్టు కూర్చుని ఉంది ప్రభావతి. స్వరూప్‌కూడా మాట్లాడలేదు. యూనిఫాం తీసేసి, స్నానం చేసి, నైట్ డ్రెసులోకి మారాడు. భోజనానికి పెద్ద బాధలేదు. రోజంతా ఏదో తింటూనే ఉంటారు. డాక్టరు చెప్పిన మాటలు గుర్తు కొచ్చాయి.

"కంట్రోల్ యువర్ వెయిట్. లావవుతున్నారు, బి. పి. లేదు. షుగర్ నిల్. నేనో ఆసనం చెబుతాను వెయ్యండి. వెయిట్ కంట్రోలు అవుతుంది.'' డాక్టరు చెప్పిన ఆసనం రెండు మూడు రోజులే వేశాడు. తరవాత అశ్రద్ధ. ఈ ఆసనాల బదులు నైట్ డిన్నర్ స్కిప్ చేస్తే సరి అనుకున్నాడు.

"స్వరూప్! పెళ్ళి కాకముందు నువ్వు ఏం చేశావో నాకు తెలియదు. పెళ్ళయిన తరవాత నువ్వు బిహేవ్ చేస్తున్నావని అనుకున్నాను. చూచాయగా విన్నవి ఈ రోజు కళ్ళతో చూశాను. పది మందిలో అవమానం కూడా పొందాను. నీ ప్రవర్తన మారు్చకుంటే నేను నీతో ఉంటా.'' ప్రభావతి దృఢంగా అంది స్వరూప్‌తో.

"లేకుంటే వెళ్ళిపోతావ్. ప్రభావతీ! నా వృత్తి అటువంటిది. ఈ వృత్తిలో ఉన్న ప్రతి వారూ కొద్దో గొప్పో తాగకా మానరు. రసాస్వాదన చెయ్యకా మానరు. ఇంత సంపాదిస్తూ...''

"స్వరూప్. ఆ సంపాదనే నీలో అంతులేని అహాన్ని పెంచుతూంది. నువ్వు వైపస్ నీ ఉద్యోగం ఈజ్ ఈక్వెల్ టు అని ప్రశ్నించుకో. నీ అదృష్టంతో నువ్వు ఇవి సంపాదించావు. నీ సాహసంతో కాదు. ఎంతో మంది నీ కన్నా అర్హత ఉన్న వాళ్ళు, చదువుకున్న వాళ్ళు అవకాశాలు లేక పైకి రాలేక పోతున్నారు.''

"అంటే నీ సంగతి చెబుతున్నావా? ఒకే. నువ్వు ఎమ్. బి. ఏ. చదివావు. ఏమిటి ప్రయోజనం. నాకు వండి పెట్టడం తప్ప నువ్వు ఏమీ చేయలేక పోతున్నావ్'' వెటకారంగా అన్నాడు స్వరూప్.

"ఆ అవసరం రాలేదు. నా తెలివి తేటలతో—''

"స్టీవ్ ది డెవిల్. నాకు తెలిసిన అమ్మాయిలు ఎంతోమంది నన్నందరూ హి మాన్ అంటారు. ఉదాహరణకు రాగిణి ఖన్నా సినిమాల్లో చేరిందే— నేనంటే పడి చచ్చేది. లక్ష్మీ చక్కటి పెద్ద కళ్ళు. తాజా నిమ్మపండు రంగు, శరీరం అద్భుతం. ఎంతో శ్రద్ధగా బ్రహ్మ చేసిన బొమ్మ రీటా మంచి పాటగాని. మగాడి లాంటి ఖంగుమనే గొంతు. ఆ టీవీ. ఒన్ ఇంకా యమున, మిస్ మోహంతి, మిస్ కవిరాజ వాళ్ళలో ఉన్న ఒక్క అందం నీ కుందా? పుస్తకాల పురుగుకేముంటుంది అందం?'' స్వరూప్ అన్నాడు.

ఒక్కొక్క మాటా సూటిగా గుచ్చుకోవడంతో ప్రభావతి అంది ఉక్రోషంతో.

"వీళ్ళంతా నువ్విచ్చే డబ్బుకి, నీ కారుమీద షికార్లకు ఆశ పడ్డవాళ్ళే. నీ దగ్గర ఏమీ లేదని తెలిసిన నాడు.''

"ప్రభావతీ. నేను ఆకాశంలో తిరుగుతూ ఉంటా. నువ్వు నేలమీద గతుకులలో నడుస్తూ ఉన్నదానివి. నీతో నడవాల్సిన అవసరం నాకు లేదు.''

"ఆకాశంలో తిరిగే వాళ్ళు ఎప్పటికీ అక్కడే ఉండరు. ఎప్పుడో నేలకు దిగి రావాలి. ఆఖరు మాట. ఇక మనం కలిసి ఉండేది కల్ల. నువ్వు ఆకాశంలో తిరిగి రా. నువ్వు తిరిగొచ్చేసరికి నీ కోసం ఒక షాక్ కాచుకునుంటుంది.''

* * * *

కారు దిగి, 'క్రూ' బ్రీఫింగు రూములోకి వెళ్ళాడు స్వరూప్. ఏర్‌పోర్ట్ హాలంతా బొంబాయి వెళ్ళే ప్రయాణికులతోను, వారిని సాగనంపేందుకు వచ్చిన వాళ్ళతోను నిండి పోయి ఉంది.

వెయిట్ లిస్టు పాసింజర్లు ట్రాఫిక్ ఉద్యోగులను సీట్లకోసం బతిమాలుతున్నారు. పెద్ద పెద్ద ఇనుప పెట్టెలు. వెళ్ళేటప్పుడు ఈ పెట్టెలోకి వెయిట్లు, మసాలా, పెద్ద ఉల్లిపాయలు తీసుకు పోతారు. వచ్చేటప్పుడు బట్టలు, వస్తువులు, ట్రాన్సిస్టర్లు తెస్తారు.

"కెప్టెన్! కాకపిట్‌లో ఒకళ్ళను సూపర్ న్యూమరీగా తీసుకెళ్ళాలి. స్టీవ్ ... చాలా అర్జంటు'' అంటూ ఒక మనిషిని తీసుకువచ్చాడు. అతను ఇన్‌స్ట్రక్టరు.

ఎవ్వరి డామ్ ఫేస్ ఈజ్ అర్జంటు అనుకుని తలూపాడు స్వరూప్.

"నువ్వు తిరిగి వచ్చేసరికి నీ కోసం ఒక షాక్ కాచుకునుంటుంది''—ప్రభావతి మాటలు గుర్తు కొచ్చాయి.

"ఏం చేస్తుంది? ఇల్లు వదిలిపెట్టేస్తుందా? పోతే ... గుడ్ రిడ్డన్స్. పీడా పోతుంది. లేకపోతే ఆత్మహత్య తన ఫ్లాట్లో అది చస్తే ... కేరే ... డామ్ ... చావనీ అంతకన్నా ఏం చేస్తుంది. షాకట ... యూ క్రీపింగ్ కాక్రోచ్.''

* * * *

సెక్యూరిటీ చెకింగ్ అయి ఒక్కొక్కళ్ళే విమానం దగ్గరకు వస్తున్నారు. బోయింగు 737 డేష్—17 తెల్లగా పాలిష్‌తో మెరుస్తోంది.

"ఉన్నవి 126 సీట్లు. వెయిట్ లిస్టు 65

ఎంతమందికి సర్దను?'' ట్రాఫిక్ వాళ్ళు గోల పెడుతున్నారు. 'ద బేజా యువర్ బ్లడీ ఫ్యూనరల్!' అనుకుని బయటికి నడిచాడు స్వరూప్.

కాక్‌పిట్‌లో గనేశన్ చెక్స్ చేస్తున్నాడు. కో పైలట్ చెక్స్ ... ప్రక్కన ఎవరో ముసలాయన నిలబడి ఉన్నాడు, గనేశన్ వివరిస్తున్నాడు.

''ఈ విమానం పేరు బోయింగు. వీటిలో రకాలున్నాయి. ఇది 737—డాష్—17 అని బాగా ఎడ్వాన్సు రకానికి చెందిన విమానం. దీని ఎత్తు 37 అడుగులు. పొడవు వంద అడుగులు. రెక్కలు అంటే రెండు కలిపి 93 అడుగులు.''

''అంటే ప్లస్ ఆకారం అన్నమాట. పొడవు వంద అడుగులు. వెడల్పు 93 అడుగులు'' ముసలాయన అన్నాడు.

''ఊ ... దీనిలో దాదాపు నూట ముప్ఫై మందీ ప్రయాణించవచ్చు. ప్రయాణికులు, విమాన చోదకులు కలిసి ... ఇంధనం నింపక ముందు దీని బరువు దాదాపు 46,700 కేజీలు. విమానం పైకిలేచే టప్పుడు ఉండవలసిన బరువు 52,300 కేజీలు మించకూడదు. ఇదిగో ... ఇది రాడార్ ... దానిలో తుఫానులు, గాలివానలు ... ఎదురుగా వచ్చే విమానాలు ముందుగానే పసిగడుతుంది ఈ రాడార్. బెండిక్స్ కంపెనీ వాళ్ళు తయారుచేస్తారు.''

నోరు తెరచి వింటున్నాడు ఆ ముసలాయన. వయస్సు అరవై పైనే. ముడుతలు పడ్డ ముఖం. పళ్ళు లేవు. చేతుల మీద చర్మం ఎండిపోయింది. స్వరూప్‌కి ఆ ముసలాయనను చూడగానే జుగుప్స కలిగింది. ఈ శరీరాలని అంటిపెట్టుకుని ఈ ముసలి పీనుగలు గబ్బిలాల్లా ఎలా ఉంటారో! చావకూడదూ—మనసులో అనుకున్నాడు.

స్వరూప్‌ని చూడగానే ఆ ముసలాయన కాక్‌పిట్ వదిలి వెళ్ళిపోయాడు.

''ఎవడీ ముసలిగబ్బిలం?'' స్వరూప్ అడిగాడు.

''వరంగల్లు దగ్గర పల్లెటూరట. కొడుకు దుబాయ్‌లో ఉన్నాడట. రేపు ఇండియాకు వస్తున్నాడుట. రిసీవ్ చేసుకోడానికి వెళ్తున్నాడు. సరే ... స్వరూప్ ముసలివాళ్ళను గౌరవించాలి. పూర్వ చరిత్రకు వాళ్ళేగా నిదర్శనాలు.'' గనేశన్ అన్నాడు.

మళ్ళీ ముసలాయన తిరిగొచ్చాడు.

''ఈ కొత్తాయన ఎవరు, నాయనా?''

స్వరూప్‌కి చిరాగ్గా ఉంది.

''ఆ ముసలి వెధవని సీట్లో కూర్చోమను'' ఇంగ్లీషులో అన్నాడు స్వరూప్.

''తాతగారూ ... మీరు సీట్లో కూర్చోండి'' మర్యాదగా చెప్పాడు గనేషన్.

వాడితోపాటు నువ్వూ పో ... వోల్డ్ ఆర్త్ డాక్సు ఫుల్ యూ. అండ్ యువర్ స్టుపిడ్ ఫిలాసఫీ'' గొణుక్కున్నాడు స్వరూప్.

చెక్ లిస్టు — విమానం బయలుదేరే ముందు చదువుతున్నాడు గనేశన్.

''నువ్వు తిరిగొచ్చేసరికి నీ కోసం నో షాక్ కాచుకునుంటుంది''—ప్రభావతి మాటలు గింగురుమంటున్నాయి చెవిలో స్వరూప్‌కి.

ఫ్యూయల్ ( ఇంధనం ) ... చెక్డ్.




ఎమర్జన్సీ ఎగ్జిట్ లైట్ ... ఆర్మ్‌డ్

. . . .

నో స్మోకింగ్ అండ్ ఫాసన్ ... ఆటో. సేఫ్. బెల్ట్

. . . .

పేపర్సు ... ఆన్‌బోర్డు.

మెకానికల్‌గా సమాధానం చెబుతున్నాడు. ఐటమ్స్ అన్నీ పరిచూచుకుంటూ స్వరూప్.

''అరె ... మన దగ్గర ''డాష్—17'' చెకలిస్టు లేదే. ఇది పాతది. ప్యారాగాన్ వెండర్ రకానిది'' గనేషన్ అన్నాడు.

''పెద్ద తేడా ఏం లేదు. నువ్వు కానీ! కాబిన్ క్రూ ఎనౌన్స్‌మెంటు ఇమ్మని చెప్పు.''

చెక్ లిస్టు చదువుతున్నారు.

ఏర్ కండిషనింగు పేక్ ... ఆఫ్

ఏంటి కొల్లిషన్ లైట్స్ ... ఆన్

''కృపయా ధ్యాన్ దీజియే ... (దయచేసి వినండి) ఆప్ కా స్వాగత్ కర్తే హై ... ఇధర్‌సే బొంబై జానేకా సమయ్ కరీబ్ ఏక్ ఘంటా దస్ మినిట్' హిందీలో ఆయిన తర్వాత ఇంగ్లీషులో.

స్వరూప్ కాక్‌పిట్ తలుపులు తీసి చూశాడు. టాఫీలు పంచుతున్నారు. చాక్కాపట్టి దాంట్లోకి వంపుకుంటున్నాడు చాక్లెట్లు ఎవడో.

''లేడీస్ అండ్ జంటిల్‌మెన్! ఉయ్ వెలకమ్ యూ ఆన్ బోర్డు ... ది ఎప్రాక్సిమేట్ ఫ్లైట్ టైం టు బాంబే ఈజ్ వన్ అవర్ టెన్‌మినిట్స్.''

''ఇక్కడనుంచి బొంబాయికి ఒక గంటా పది నిమిషాలా ...''

ఇందాక కాక్‌పిట్‌లో చూసిన ముసలాయన స్వరూప్‌ని అడిగాడు.

తలుపులు మూసేసారు. నేలమీద ఉన్న ఆయిల్ టాంకర్లు, నిచ్చెనలు దూరంగా తప్పుకున్నాయి.

గాలి వత్తిడి తగ్గిపోయినప్పుడు, ఏం చేయాలో చూపిస్తున్నారు, ఇద్దరు ఎయిర్ హోస్టెసులు.

తిరిగి వస్తూ ఉంటే ఆ ముసలాయనే మళ్ళీ అడిగాడు —

''ప్రమాదం అని చెబుతున్నారే ... తెలిసీ కూడా వెళ్ళడం ఎందుకు?''

''ప్రమాదం అని కాదండి. ఇలా ప్రయాణికులకు తెలియజేయాలని, అంతర్జాతీయ విమాన సూత్రాల ప్రకారం, మాకు జడ్జ్'' తెలుగు వచ్చిన అమ్మాయి వివరించింది ఆ ముసలాయనకు.

'ఏం విమానాలో ... ఏం సూత్రాలో'' గొణుగుతున్నాడు ముసలాయన.

ఇంజన్లు స్టార్టు అయ్యాయి. జెట్ 8డి—17 ఇంజన్లు. అమెరికాలో ప్రాట్ అండ్ విట్నీ కంపెనీ తయారుచేసినవి.

''ఫాసన్ యువర్ సీట్ బెల్ట్స్ ... (మీ బెల్ట్స్ కట్టుకోండి...) నో స్మోకింగు ... ( పొగత్రాగరాదు టేకాఫ్ ఎనౌన్స్‌మెంటు పూర్తిచేసి, కాబిన్ క్రూ తమ సీట్లలో కూర్చున్నారు.

విమానం బయలుదేరింది. టేక్సీ రన్ చేస్తోంది.

రన్‌వే చివరన ఆగింది. విమానాన్ని రన్‌వే గీతకి తిన్నగా త్రిప్పాడు స్వరూప్.

ఇంజన్లకి ఫుల్ పవర్ ఇచ్చి చెక్ చేశాడు. 16,000 పౌన్ల శక్తి ఒక నిమిషంలోపలే వచ్చేసింది.

బ్రహ్మాండమైన శబ్దంతో విమానం స్పీడు అందుకుంది. ఎనభై, తొంభై, నూరు ... రన్‌వే మార్కింగ్స్ చూసుకుంటూ రన్నింగు స్పీడు చూసుకుంటున్నాడు స్వరూప్.

నూట ఇరవై ...

బయలుదేరడానికి ముందే ఫ్లాప్స్ చెక్ అప్ పొజిషన్లో ఉంచాడు. గ్రౌండు ఇంజనీరు ఎల్. ఇ. జీ. కన్‌ఫం చేశాడు.

లీవర్ను వెనక్కి నెమ్మదిగా లాగాడు. ముందు చక్రాలు (నోస్ వీల్) ముందు పైకి లేచాయి. తర్వాత వెనక చక్రాలు. నేలవిడిచి ఆకాశంలో బాణంలా దూసుకుపోతోంది బోయింగ్.

ఏర్ కండిషనింగ్ సెట్ చేశాడు స్వరూప్. లాండింగ్ గేర్ పైకి తీసుకువచ్చే స్విచ్ నొక్కాడు. ఫ్లాప్స్‌ని పైకి తీసుకువచ్చాడు.

క్రింద ఇళ్ళు, ఫాక్టరీలు, మనుష్యులు బొమ్మల్లా దాటిపోతున్నారు.

''నువ్వు వచ్చేసరికి, నీ కోసం ఒక షాక్ కాచుకునుంటుంది'' ప్రభావతి హెచ్చరిక.

నిరుత్సాహం ఆవహించింది. స్వరూప్‌లో.

''టీ, కాఫీ ఎప్పుడు ఇస్తారండీ ...'' ఎవరో అడుగుతున్నారు కేబిన్‌లో.

''నో స్మోకింగ్, ఫాసన్ సేఫ్ బెల్ట్స్'' సైను తీసేసాడు. చిన్న శబ్దంచేస్తూ కేబిన్‌లో సైన్ లేబిల్స్ ఆరిపోయాయి.

''క్లిక్ ... క్లిక్ మని సేఫ్ బెల్టులు తీసేశారు చాలామంది.

''సేఫ్ బెల్ట్లు సైను తీసేసినా, ఉంచుకుంటే మంచిది'' కేబిన్ ఎనౌన్స్‌మెంట్.

విమానం నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. వేరే ఆలోచనలు పెట్టుకోకూడదు. స్వరూప్ అనుకున్నాడు.

ప్రభావతి చెప్పిన ఆ షాక్ ఏమిటి?

**(సశేషం)**